కౌలు రైతులకు రుణాలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం: కౌలు రైతులకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. జిల్లాలో 11 వేల మందికి సిసిఆర్ కార్డులు జారీ చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. గత ఏడాది 9,500 వరకు కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. కౌలు రైతులను గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు నిర్ధారించాలని ఆయన ఆదేశించారు. సిసిఆర్ కార్డులు జారీ అనంతరం రుణాలు అందించాలని పేర్కొన్నారు. నిబంధనలు పాటిస్తూ వాస్తవ లబ్ధిదారులకు రుణాలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అవసరమైతే జాయింట్ లయబుల్ గ్రూప్ లు (జె.ఎల్.జి) ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం రేషన్ కార్డులు జారీకి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందేనని, 21 రోజుల్లో సంబంధిత విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతంపేట, మక్కువ తదితర మండలాల్లో ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని, తక్షణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

అన్నదాత సుఖీభవకు ఆధార్ అనుసంధానం కావాలి

జూన్ 1వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న అన్నదాత సుఖీభవకు రైతుల ఆధార్ అనుసంధానం కావాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వెబ్ ల్యాండ్ లో ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ అనుసంధానం కావాలని అన్నారు. రైతు న్యాయపరంగా వాస్తవ లబ్ధిదారుగా ఉండాలని ఆయన ఆదేశించారు. వాస్తవంగా పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉండి వెబ్ ల్యాండ్ లో వివరాలు నమోదు కాకపోవడం, లేదా వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి అంశాలు ఉండే అవకాశాలు ఉంటాయని వాటిని తక్షణం పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

వీఆర్ఓలు ప్రధాన కేంద్రాల్లో ఉండాలి

జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు ప్రధాన కేంద్రాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు తక్షణం అప్రమత్తం చేయాలని, సమాచారంను జిల్లా కేంద్రానికి వెంటనే అందించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన కేంద్రాల్లో ఉంటూ రేషన్ కార్డులు జారీ, సిసిఆర్ సి జారీ, ఆధార్ అనుసంధానం వంటి అంశాలను పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో రోజురోజుకు తాగునీటి సమస్య ఎక్కువైందని కొళాయిల ద్వారా మంచినీరు వారానికి రెండుసార్లు మాత్రమే ఇస్తున్నారనీ ఆ ఇచ్చిన తాగునీరు కూడా బురదమయం, కలుషితమైందిగా ఉందని, ఆ నీరు త్రాగటానికి కూడా పనికి రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. కోట్లాది రూపాయలు ప్రజల వద్ద నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మున్సిపల్ యంత్రాంగం కనీస త్రాగేందుకు మంచినీరు కూడా ఇచ్చే పరిస్థితి లేకపోవడం విచారకరం, గత ప్రభుత్వ హయాంలో శాశ్వత మంచినీటి పథకానికి 80 కోట్ల రూపాయలు కేటాయింపులు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు, ఫలితంగా మరల కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు ఈ ప్రభుత్వమైనా పార్వతిపురం ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని, అమ్మవారి పండగ సమీపిస్తున్న వేళ తక్షణమే చర్యలు చేపట్టి ప్రతిరోజు పరిశుభ్రమైన త్రాగునీరు ఇచ్చేలా చర్యలు చేపట్టాల సిపిఎం నాయకులు గొర్లి వెంకట రమణ, సంచాన ఉమామహేశ్వరరావు, బి.వి.రమణ డిమాండ్ చేశారు సోమవారం కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు.

మన్యంలో పర్యాటక అభివృద్ధికి కృషి

కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-సీతంపేట: ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు అన్నిచర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కును పరిశీ లించారు. పార్కులో గిరి గ్రామదర్శిని, వాటర్ స్పోర్ట్స్ వంటివి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా గిరి గ్రామదర్శిని ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గిరి గ్రామాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు, యువతను ఆకర్షించేలా వాటర్ స్పోర్ట్స్ లు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ లో స్లైడ్స్, స్విమ్మింగ్ పూల్, రెయిన్ డాన్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏపీవో జి.చిన్నబాబు, డిడి అన్నదొర, ఈఈ రమాదేవి, ఉపాధి హామీ పీడీ రామచంద్రరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతులకు న్యాయం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ లో సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు ఐటిడిఏ పిఓ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పిజిఆర్ఎస్ నిర్వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కూ రంగి. మన్మధరావు భామిని మండలం లివిరి గ్రామంలో దళిత రైతులు కు చెందిన 30 ఎకరాల డి పట్టా భూములను గుర్రం. వరప్రసాదరావు అనే వ్యక్తి భూ కబ్జా చేసి దౌర్జన్యంగా అనుభవిస్తున్నారని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత రైతులకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు పొట్నూరు జమ్మయ్య, అన్నాజీ, చార్లెస్, అల్లుబోయిన. అప్పలనాయుడు, పి శంకర్రావు. కూరంగి జగదీష్ నాయుడు పాల్గొన్నారు.

మహానాడుకు తరలివెళ్లిన మండల నాయకులు

విశాలాంధ్ర-సీతానగరం: నేటినుంచి మూడు రోజులపాటు జరగనున్న ఆంధ్ర రాష్ట్ర తెలుగుప్రజల పండుగ కడప మహానాడుకి మండలంనుండి పెద్ద ఎత్తునానాయకులు తరలివెళ్లినట్లు టీడీపీ అధ్యక్ష ,కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాలరావులు తెలిపారు. మండలంనుండి 10కార్లలో టిడిపి నాయకులంతా వెళ్లినట్లు వారు తెలిపారు. వెళ్ళినవారిలో కంకణాలపల్లి అరవింద్ కుమార్, గాజాపు శ్రీనివాసరావు, తెంటు వెంకటప్పల నాయుడు, తేలు చంద్రశేఖర్, బొన్నాడ సత్యనారాయణ, బలగ శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు,బోగి శంకరరావు, తెంటు రామారావు,రెడ్డి సింహాచలం నాయుడు, గొట్టాపు అప్పారావు , కొల్లి సురేష్, కంద్యాన రవీంద్ర,ధనంజయ నాయుడు, రెడ్డి సింహాచలం నాయుడు, తాన్న సత్యనారాయణ తదితరులు వెళ్లారు.

ఎండియు విధానాన్ని రద్దు చేయడం ద్వారా రోడ్డున పడనున్న వేల కుటుంబాలు

నిర్ణయాన్ని తక్షణం వెనక్కితీసుకోవాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బెలగాం: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు(ఎండియు) విధానాన్ని రద్దు చేయడం ద్వారా 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని కావున ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటిడిఏ పిఓ & ఆర్డీవో అశుతోష్ శ్రీ వాస్తవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ఆపాలన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా వినతులు అందచేస్తున్నామని తెలిపారు. రేషన్ పంపిణి చేసే వాహనాల ద్వారా రాష్ట్రంలో 20 వేలు కుటుంబాలు బ్రతికేవని అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ కుటుంబాలను రోడ్డు పాలు చేసే విధంగా ఇటీవల ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించిందని దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని దీనికి మద్దత్తుగా ఎఐటియుసి పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి దీనిపై ఒక నివేదిక ఇచ్చే విధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరు ద్వారా తెలియ చేస్తున్నామని మానవతా దృష్టితో మరల వారిని గతంలో మాదిరిగానే నడిపించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో ఎం. గౌరీశంక ర్రావు, బి. ధనుంజయ, ఎం. కామేశ్వరరావు, కిమిడి అనంత్, చింతాడ రాజు, బోరబంద పైడిరాజు, వంగపండు నరేష్, గుడ్ల లోకేష్, జంజేటి ప్రసాద్, అంబటి శేఖర్, కాగాపు రామన్నదొర, పెళ్ళాం శ్రీనివాసరావు, సంపంగి లక్ష్మునాయుడు, చందక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిలో మామిడి తోటను ధ్వంసం చేసిన ఏనుగుల గుంపు

చేతికొచ్చిన పంట నష్టపోయిన నిరుపేద ఎస్సీరైతు లోపింటి వెంకయ్య

విశాలాంధ్ర-గరుగుబిల్లి: మండలంలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కు ఆనుకొని ఉన్న మామిడి తోటలో ఏనుగుల గుంపు ప్రవేశించి 2,3 రోజుల్లో చేతికి రావలసిన పంటను ధ్వంసం చేశాయి. 15సంవత్సరాలక్రితం ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ప్రభుత్వం ఇచ్చిన ఒక ఎకరా డి. పట్టా భూమిలో మామిడి తోట వేసుకొని జీవనోపాధి పొందుతున్న వెంకయ్యకుటుంబం చేతి కొచ్చిన పంట నష్టపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఏడు జట్టు సహకారంతో మామిడితోట చుట్టూ కంచె వేయడంవలన పంట దొంగల పాలు కాకుండా కాపాడిందని, కానీ ఏనుగుల రూపంలో పంటంతా నష్టపోయామని విచారం వ్యక్తం చేశారు. పంట నష్టపోవడం మాత్రమే కాకుండా కొన్ని కొన్ని చెట్లనుకూడా వేళ్ళతో సహా పెకలించి వేశాయన్నారు.మరి కొన్ని చెట్ల కొమ్మలు విరిసివేయడం, పండ్లు చెట్లనుండి దులిపివేయడం వలన సుమారు 50 వేల వరకు నష్టం జరిగిందన్నారు. ఇంతకు ముందు రాత్రి పూట ఏనుగులను గమనించే సిబ్బంది లేకపోవటం వలన ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో నని జట్టు ట్రస్ట్ నిర్వాహకులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.చాలామంది రైతులు ఏనుగులు వలన ఆర్థికంగా నష్టపోవడం మాత్రమే కాకుండా ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తోటపల్లి కాలువ పనులు త్వరగా చేపట్టాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు తోటపల్లి కాలువల ఆధునీకరణ పనుల సాధన సమితి ఆధ్వర్యంలో తోటపల్లి కాలువలకు సాగునీరు ఖరీఫ్ సీజన్ కు ఉన్న ఆటంకాలను వివరించి గా సంబంధిత జల వనరుల శాఖ డిఈ గనిరాజు దృష్టిలో అంశాలను చర్చించడం జరిగింది. తోటపల్లి బ్యారేజీ వద్ద పాత కుడి ఎడమ కాలవల షటర్స్ పనిచేయటం లేదు కనుక కొత్త బిగించాలని ఎన్నో ఏళ్లగా పోరాటం చేస్తున్నామని చెప్పగా దానిపై సంబంధిత డీఈ గనిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు రూ 16 లక్షలు మంజూరు చేసిందని టెండర్లు వేసి ఖరీఫ్ చేసిన కు సాగునీటికి ఆటో లేకుండా చూస్తామని తెలిపారు.కాలువలలో కూడికలను జంగల్ క్లియరెన్స్ చేయాలని కోరగా ఓఎంఎం నిధుల నుంచి పనులు చేయుట జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలకొండ మండలం వెలగవాడ ప్రతిపాదిత కార్యాలయం రోడ్లు వెడల్పులు తెగిపోతుంది గనుక పాత కార్యాలయంలో ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టాలని తెలపడం జరిగింది. సీజనల్ లస్కర్లను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిబంధన మేరకు ఆ సమయంలో ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తోటపల్లి బ్యారేజీ పాత ఆయకట్టు అధికారులు పాలకొండ వారు మరియు తోటపల్లి ప్రాజెక్టు కమిటీ వారితో కలసి జాయింట్ సమావేశం ఏర్పాటు చేస్తే తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులకు మరియు పూర్తి సాగు 64000 ఎకరాలకు జరుగుతున్న అన్యాయంపై చర్చించి తదుపరి చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని మేము తెలపగా దీనిపై వెంటనే ఆ మీటింగ్ జరిపించాలని కలెక్టర్ డిఈ గనిరాజుకు ఆదేశించారు. తోటపల్లి కాలవాల ఆధునీకరణ పనులు చేపట్టిన గుత్తేదారును సమావేశానికి పిలిపించాలని వారిచే పనులు కొనసాగించాలని పెరిగిన వ్యయాన్ని తాజాపచ్చి ప్రభుత్వ నిధులు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తెగ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీఇచ్చారు. బుడితి. అప్పలనాయుడు కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేబోదుల లక్ష్మీనారాయణఅధ్యక్షులు తోటపల్లి కాలువాల ఆధునీకరణ పనుల సాధన సమితి. గరుబిల్లి అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు,పామోటు వైకుంఠ రావు, నీటి సంఘం డైరెక్టర్,వావిలపల్లి రమణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు,కిమిడి సత్యం నాయుడు తదితరులు ఉన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట

- జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు
- కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, 22 మండలాల ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన దర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్-2025 పథకం పక్కాగా అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహిస్తున్నకార్యక్రమంపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. గిరిజనులకు ఆధార్, ఆయుష్మాన్ భారత్, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్, జన్ ధన్ ఖాతాలు తప్పనిసరిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అటవీ హక్కులు, వన్ ధన్, హౌసింగ్, రహదారులు తదితర పథకాలపై పూర్తి అవగాహన్ కల్పించాలన్నారు. వ్యక్తిగత పథకాల పంపిణీలో అంతరాలు ఉన్న పివిటిజి నివాసాలు, గిరిజన గ్రామాలను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయి అవగాహనలో సంతృప్త శిభిరాలు నిర్వహించాలని, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం మరియు రెవెన్యూ వంటి విభాగాల ద్వారా గిరిజనులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించి అర్హులందరూ వాటి లబ్ధిని పొందే విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఆధార్, ఈ కేవైసీ మరియు డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామ, మండలాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసి రియల్ టైం లో లబ్ధి పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో మూడు ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు డా. ఎంజె అభిషేక్ గౌడ, కే. సింహాచలం, అపూర్వ భరత్ పాల్గొన్నారు.

పౌర సేవలను పక్కన పెట్టడమే ప్రభుత్వ విధానమా?

- యండియు ల తొలగింపు అన్యాయం
- కోవిడ్ వ్యాప్తి ని అరికట్టెందుకు కానరాని చర్యలు
- ప్రమాదం పొంచి ఉన్నా మహానాడు పేరిట లక్షలమందిని పోగు చేయడం ఏంటి ?



విశాలాంధ్ర-అనంతగిరి : కూటమి విధానాలను ఎండగట్టిన అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, పార్టీ అధ్యక్షులు సూర్య నారాయణ పౌరసేవలను పక్కన పెట్టడమే కూటమి ప్రభుత్వ విధానమా అని అనంతగిరి వైయస్సార్సీపి నాయకులు ప్రశ్నించారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ ల ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు సోమవారం అనంతగిరి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ప్రజల చెంతకు రేషన్ బియ్యం అందించే ఎం డి యు వాహనాలను రద్దు చేయడం ఏంటని పార్టీ అధ్యక్షులు సూర్యనారాయణ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఒక్కొక్కటి గా పౌరసేవలను రద్దు చేస్తుందన్నారు.ప్రజలను ఇబ్బందుల్లో నెట్టడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రజలతో పాటు ఎన్ డి యు ఆపరేటర్ లు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.

కోవిడ్ వ్యాప్తి చెందుతుంటే మహానాడు అర్భాటం ఏంటి?

దేశంలో కోవిడ్ వ్యాప్తి రోజూ పెరుగుతుంటే లక్షలాది మందిని కూడబెట్టి మహానాడు నిర్వహించడం ఏంటని ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రశ్నించారు. ఆరోగ్య శాఖ నిబంధనలు మహానాడు కి వర్తించదా అని అడిగారు. తాను అధికారం లో ఉంటే కరోనా రాదు అని ముఖ్యమంత్రి ధీమా గా ఉన్నారని, కరోనా కేసులు పెరగకుండా తీసుకుంటున్న ముందు చర్యలు కనిపించడం లేదన్నారు. రాష్ట్రం లో కేసులు మహానాడు వల్ల పెరిగితే నైతిక బాధ్యత ఎవరు వహిస్తరన్నారు. ఏడాది పాలనలో వాలంటీర్ లను, వైన్ షాప్ సూపర్ వైజర్లను, ఇప్పుడు ఎం డి యు లను తొలగించి నిరుద్యోగుల జీవనోపాదిని పోగొట్టిన ఘనత ప్రభుత్వానిదే అన్నారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కార్యక్రమం లో ఎంపీటీసీ అశోక్, కోనాపురం సర్పంచ్ గూబయి అప్పలమ్మ, వైసీపీ నాయకులు సుబ్బారావు, నవీన్, డొంబు, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు కేరమ్స్ పోటీలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రం శాఖ గ్రంధాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం గ్రంధాలయం శాఖ అధికారిని సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కేరమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంథాలయ శాఖ అధికారిని సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పంతేల చింతలో ప్రభలిన డయోరియా...

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని పోతంగి పంచాయితీ పంతేల చింత గ్రామంలో డయోరియా మహమ్మారి ప్రబలింది. దీంతో గ్రామంలో గిరిజన కుటుంబాలు వాంతులు విరోచనాలు వంటి లక్షణాలతో గిరిజనులు బాధపడుతున్నారు. ఆ గ్రామానికి చెందిన జన్ని. జమున అనే గిరి మహిళ అదే లక్షణాలతో బాధపడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ్రయించి చికిత్స పొందుతుంది. ఆ గ్రామంలో ఇంటింటి కుళాయిలకుఅందించే బావి నీరు కలుషితం కావడంతో వాంతులు విరోచనాలు అవుతున్నాయని ఆ గ్రామ గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి పంతేల చింత గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జూన్ 6న కొయ్యూరు మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-కొయ్యూరు : వచ్చే నెల 6న కొయ్యూరు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి జిడిపి ప్రసాద్ రావు ఒక ప్రకటనలో.తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు బడుగు రమేష్ బాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జూన్ 6 ఉదయం 11 గంటలకు మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలు తోపాటు మండల స్థాయి అధికారులు తమ సమగ్ర నివేదికలతో హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

మీకు న్యాయం జరిగేలా చూస్తాం..

ఆర్&ఆర్ అధికారి, చింతూరు ఐటీడీఏ పిఓ భరత్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని వడ్డిగూడెం పంచాయతీ, వి.ఆర్.పురం గ్రామం అంబేద్కర్ కాలనీ వాసులు చింతూరు డివిజన్ ఆర్ &ఆర్ అధికారి, ఐటిడిఎ పివో అపూర్వ భరత్ ని చింతూరు ఐటీడీఏ ఆఫీసులో అంబేద్కర్ కాలనీ ఆర్&ఆర్ పిడిఎఫ్ కమిటి ఆధ్వర్యంలో ఆర్&ఆర్ అధికారికి వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరించారు .కమిటి సభ్యులు మీడియా తో మాట్లాడుతు మా అంబేద్కర్ కాలనీలో సుమారుగా 100 పిడీఎఫ్ దళిత కుటుంబాలు పోలవరం ముంపు మొదటి కాంటూర్ లో ముంపు కు గురి అవుతున్నామని, మా అంబేద్కర్ కాలనీ వారికీ కృష్ణా జిల్లా తిరువూరు పరిధిలో నిర్వాసిత కాలనీ ఒకే చోట నిర్మించి ఇవ్వాలని ఆర్ &ఆర్ అధికారికి తెలపటం జరిగింది అన్నారు. మా పిల్లలు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని చదువుకున్న వారికీ ఉపాధి చూపించాలని, సొంతంగా ఇంటిని నిర్మించుకొనే వారికీ 6లక్షలు పైనే ఇంటి నిర్మాణ ఖర్చు ఇవ్వాలని అపూర్వ భరత్ కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ కాలనీ వాసుల సమస్యలు సానుకూలంగా విన్న ఆర్&ఆర్ అధికారి మీకు న్యాయం చేస్తానని భరోసా ఇవ్వటం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్&ఆర్అధికారి ఐటిడిఏ పి ఓ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ పిడీఎఫ్ కమిటి సభ్యులు అల్లాడి. రాజు, యడ్ల. శ్రీరామ్ మూర్తి,బండి. శ్రీనివాస్, యడ్ల. జయరాజు, మాచర్ల. వేణు, రాము, కృష్ణ, కల్పన్, వెంకట్ మహేష్,రాణి, శ్రావణి, అరుణ, పద్మ , అంబేద్కర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు....!

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-కూనవరం: సోమవారం విశాలాంధ్ర దినపత్రికలో "అర్హురాలే కానీ అభాగ్యురాలు" శీర్షిక వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. సచివాలయం సిబ్బంది ఎటపాక మండలంలోని పట్టుచీర గ్రామంలో గల నాగమ్మ ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరభ్యంతరంగా నేటి నుంచి ఉపాధి పనికి వెళ్లవచ్చని ఎలాంటి అభ్యంతరం లేదని నాగమ్మకు తెలిపారు. వితంతు పెన్షన్ కోసం ప్రభుత్వం ఆప్షన్ ఇవ్వగానే పెన్షన్ మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

జూన్‌లో జరిగే మహాసభను విజయవంతం చేసుకుందాం

సిపిఐ పార్టీ మూడవ పాడేరు మండల మహాసభ నూతన ఎన్నిక



విశాలాంధ్ర-పాడేరు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జూన్ నెలలో జరిగే మహాసభను విజయవంతం చేసుకుందామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాడేరు మండల మహాసభ పాడేరు గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం కార్యాలయం నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సభకు కాదెల చంటిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూన్ నెలలో సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు పాడేరులో జరుగుతుంది ఆ మహాసభలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నిర్మాణం సమస్యల మీద పోరాటం నిర్వహించేందుకు పార్టీ కార్యకర్తలు ముందుండాలన్నారు. సమావేశం అనంతరం పాడేరు మండల సమితి రెండోసారి కార్యదర్శిగా కాదెల చంటిబాబు, సహాయ కార్యదర్శులుగా పొత్రాంగి రత్నం, శివ తో పాటుగా 9 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూడ రాధాకృష్ణ, అమర్, జల్లి రాజు బాబు, సింహాచలం, విమల, శ్రీలత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మహానాడుకు కొయ్యూరు టిడిపి నాయకులు

మాజీ జీసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్

విశాలాంధ్ర-కొయ్యూరు: తెలుగు దేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా అట్టహాసంగా నిర్వహించే మహానాడు కు కొయ్యూరు మండలం నుండి అధిక సంఖ్యలో టిడిపికార్యకర్తలు నాయకులు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జీసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పండగ అయినా కడప జిల్లాలో 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు నిర్వహించే మహానాడుకు పాడేరు నియోజకవర్గం ఐదు మండలాల నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు. అలాగే పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం నుండి 150 మంది కార్యకర్తలు బస్సులో మహానాడుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు లోత భీమరాజు మాజీ ఎంపిటిసి బ్యారా సత్యనారాయణ జికె వీధి మండల పార్టీ కార్యదర్శి ఎం నూకరాజు తదితరులు మహానాడుకు తరలి వెళ్లారు.

స్థాపితం : 1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.

కావాల్సిన ప్రాంతం :

ఎటపాక, మారేడుమిల్లి

సంప్రదించవలసిన నెం :

డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్

7989138129

పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓ ని నియమించాలి

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓ (జిల్లా విద్యా శాఖ అధికారి) ని నియమించాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి పి. రంజిత్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా మూడు సార్లు పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చిన జిల్లాకు డిఈఓ లేక పోవడం బాధాకారమన్నారు. తక్షణమే రెగ్యులర్ డిఈఓ నియామకం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. అప్పటి వరకు అడిషనల్ డైరెక్టర్ గా ఉన్న గిరిజన మహిళా అధికారి రమాజ్యోతి ని ఇన్ ఛార్జ్ డిఈఓ గా నియమించాలని విజ్ఞప్తి చేసారు.

సులాబ్ కాంప్లెక్స్ పారిశుధ్య కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక మున్సిపాలిటీలో ఉన్న ఏడు సులాబ్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు నేటికీ 18 నెలలుగా జీతాలు చెల్లించక పోవడం అన్యాయమని సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ, బివి రమణ విమర్శించారు.సోమవారం పార్వతీపురం మన్యం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పాలన పేరు గొప్ప ,ఊరు దిబ్బ లా ఉందని సులాబ్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కూడా జీతాలు చెల్లించే పరిస్థితిలో అధికారులు లేరని విమర్శించారు .కోట్ల రూపాయలు పన్నులు వసూలుచేస్తున్న పార్వతీపురం మున్సిపల్ అధికారులు సులాబ్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులకు గత 18 నెలలుగా జీతాలు చెల్లించక పోవడం ఏమిటని ప్రశ్నించారు? ఇది అధికారుల నిర్లక్ష్యం తప్ప ఇంకోటి కాదని అధికారులకు కావలసిన చెల్లింపులు మాత్రం వెంటనే చేసుకుంటున్నారని, చిరు ఉద్యోగులు, కార్మికుల విషయంలో ఇంతటి తీవ్ర నిర్లక్ష్యం మంచిది కాదని విమర్శించారు. ఇప్పటికైనా సలాబ్ కాంప్లెక్స్ కార్మికులకు తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని, కార్మికులకు జీతాలు పదివేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు బి సుధా, జోజమ్మ, ఎన్ హరి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఎదర మురుగు దుర్గంధం

- మూసుకుపోయిన డ్రైనేజీ, పేరుకుపోయిన చెత్తచెదారం,
- రోగుల బారిన పడే ప్రమాదం
- పట్టించుకోని పంచాయతీ శాఖ అధికారులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల క్షేమం కోసం ప్రజలకు ఎటువంటి జబ్బు జ్వరాలు రాకుండా ఉండేందుకు అనేక చర్యలు తీసుకుంటుంటే మరోపక్క దానికి భిన్నంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోగాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని మండల కేంద్ర వాసులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని అరకు పాడేరు ప్రధాన సెంటర్ లోనివాస గృహాల ఎదురుగా ఉన్న డ్రైనేజీల్లో చెత్తచెదారాలు పేరుకుపోయి మురుగునీరు నిలువ ఉండి పలు దుర్వాసనలు వెదజల్లుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నమని మండల కేంద్ర వాసులు అంటున్నారు. నివాస గృహాల ఎదుట డ్రైనేజీలు పూడ్చుకొనిపోయి చెత్తాచెదారాలు పేరుకుపోయి మురుగునీరు అక్కడే నిల్వ ఉండటం వల్ల రోజు రోజు మలేరియా దోమలు వృద్ధి చెందితే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి పలు రోగాల బారిన పడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల కేంద్ర వాసులు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం పంచాయతీ అధికారులు ప్రధాన సెంటర్లో రాకపోక సాగిస్తుంటారని, ఈ విషయంపై పట్టించుకోకపోవడం విచారకరమని మండల కేంద్ర వాసులు వాపోతున్నారు. నివాస గృహాల ఎదురుగా చెత్తాచెదారాలు మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసనలు వెదజల్లుతుండడం వల్ల ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జబ్బు జ్వరాలు బారిన పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మూసుకుపోయిన డ్రైనేజీ తో పాటు పెరుగుపోయిన చెత్తచెదారం, మురుగునీరును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

నగదు బదిలీ కై బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

పార్వతీపురం డివిజన్ పోస్టల్ సూపరెంటెండెంట్ రెడ్డి బాబురావు

విశాలాంధ్ర-బెలగాం: సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం మరియు ఎన్.పి.సి.ఐ లింకేజ్ చేయుట తప్పనిసరి కావున అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని పోస్టల్ డిపార్ట్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం (జిఎస్ డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్) లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారని పార్వతీపురం డివిజన్ పోస్టల్ సూపరెంటెండెంట్ రెడ్డి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించదలచిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం మరియు అన్నదాత సుఖీభవ వంటి పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్.పి.సి.ఐ మేపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సింటుందని, అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా సంవత్సరంలోనే జిఎస్ డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించిన విషయం తెలిసిందేననీ అయితే ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కాలేదని ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ యంత్రాంగం మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్.పి.సి.ఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ నెఫ్ట్, ఐఎంపిఎస్, యుపిఐ కూడా చేసుకునే సౌకర్యం కూడా కలదని, కావున ఆధార్ సీడింగ్ (ఎన్.పి.సి.ఐ మ్యాపింగ్) కాని వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసును సంప్రదించి, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఏపీ ఆదివాసి జెఎసి ఉద్యమానికి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర-చింతూరు: ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో, టీఏసిని ఏర్పాటు చేసి, ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టాన్ని చేసి, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసి లేకే కేటాయించాలని, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టులను మినహాయించి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల వద్ద రిలే నిరాహార దీక్షలతో అవిశ్రాంత ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఉద్యమాలకు ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సెంట్రల్ ఆర్గనైజర్ కామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి, కారం దారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సోంది ప్రసాద్ చింతూరు ఐటిడిఏ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పూల మాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఏ పిఒ అపూర్వ భరత్ ఐ ఎ ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా మడివి నెహ్రూ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన హక్కులను రాజ్యాంగబద్ధంగా సాధించుకునేందుకు ఆదివాసి నవతరం పిడికిలి బిగించిందని, తొలితరం తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా ఆదివాసీలకు దక్కిన ఆదివాసి ప్రాంత ఉద్యోగాలు గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు కారణంగా యావత్ ఆదివాసి సమాజం ఆందోళనకు గురైందని. ఆదివాసీలకు ఉద్యోగ హక్కులు అందడం ఎంత ముఖ్యమో తెలుగుదేశం ప్రభుత్వ విధాన నిర్ణయం పునరుద్ధరించడం ఈతరం తెలుగుదేశం ప్రభుత్వానికి అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఆలస్యంగానైనా సరే టీఏసిని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిఏసి సభ్యులు ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ, వెంటనే సమావేశమై ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టాన్ని రూపొందించి. మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ నేతృత్వంలో ఎటపాక మండల చైర్మెన్ ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరిగాయి. విఆర్ పురం జడ్ పిటిసి వాల్ల రంగా రెడ్డి, మట్టపల్లి సర్పంచి పిట్టా రామారావు, చింతరేగుపల్లి పెస కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు, ఎఎస్‌పి సీనియర్ నాయకులు సున్నం కన్నారావు దంపతులు సందర్శించారు. ఈ దీక్షల్లో మడివి సాయి, సోడి అర్జున్, వీసాల శ్రీలక్ష్మి, మడివి నవ్య, కారం చందన సాయి ప్రియ, కుంజా లక్ష్మీ అశ్లేష, మడివి గురుత్వ సమంద సింగ్, తాటి మోక్ష త్రయంబిక, మడివి సూక్ష్మ సరంద సింగ్, కారం జోష్నా సాయి ప్రేమికలు పాల్గొన్నారు.

పూర్ణపాడు లాబేసు వంతెన పనులు పూర్తి అయ్యే వరకు పోరు ఆగదు : సీపీఎం

విశాలాంధ్ర-కొమరాడ: పూర్ణపాడు లాబే సు వంతెన పెండింగ్ పనులు పూర్తి చేయాలని కొమరాడ మండల సిపిఎం పార్టీ కన్వీనర్ కొల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ధర్నా ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ 1996లో అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర సరిహద్దులో వనిజ గ్రామం వద్ద పడవ ప్రమాదం జరిగి 36 మంది గిరిజనులు చనిపోవడం జరిగిందని ఆ సందర్భంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వంతెన కడతామని చెప్పడం జరిగిందని అయితే ఇలాంటి సందర్భంలో 2006లో సిపిఎం పార్టీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణ మూర్తి అసెంబ్లీలో నిలదీయడంతో మూడు కోట్ల 50 లక్షలతో 2006లో ప్రారంభించిన వంతెన పనులు నేటికీ 19 సంవత్సరాలైనా నాగవల్లి నదిలో మూడు పిల్లర్లు కట్టడం లో అటు పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఈరోజు పాలకులు అధికారంలో ఉండేటప్పుడు ఒక మాట ప్రతిపక్షము లో ఉండేటప్పుడు ధర్నాలకు రాస్తారోకులకు రిలే నిరాహార దీక్ష వద్దకు వచ్చి ఒక మాట మాట్లాడుతూ గిరిజన ఓట్లు దండుకుంటున్న పదవులు పొందిన తర్వాత ఈ వంతెన పూర్తి చేయడంలో పూర్తిగా పాలకులు విఫలం అయ్యారని ఇలాంటి సందర్భంలో అమరావతికి కోట్లాది డబ్బులు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో కేవలం 15 కోట్లు రూపాయలు ఈ వంతెనకు ఇచ్చి కట్టలేరా? అని పాలకులకి ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము కాబట్టి ఇలాంటి సందర్భంలో కొమరాడ మండలానికి 31 పంచాయతీలకు సంబంధించి 9 పంచాయితీలు 42 గ్రామాలకు సంబంధించిన ఈ వంతెన పనులు వెంటనే ప్రారంభించి ఈ వేసవి కాలంలో నాగవల్లి నదిలో నీరు పూర్తిగా తగ్గిన నేపథ్యంలో పనులు వెంటనే ప్రారంభించి ఈ వంతెన పూర్తి చేసి గిరిజన ప్రజలకు భరోసా కల్పించాలని ఈ వంతెన కురుపాం నియోజకవర్గానికి సంబంధించిన ఐదు మండలాలకి ఉపయోగకరమైందని ఇలాంటి వంతెన పాలకులు పట్టించుకోకుండా పక్కకి వదిలేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ఈ వంతెన పూర్తి చేస్తామని చెప్పారు ఆ మాటకి కట్టుబడి ఈ వంతెన పనులు పూర్తి చేయాలని కోరారు. లేనిచో భవిష్యత్తు అనేక పోరాటాలకు వెనుకాడమని ఆయన హెచ్చరించారు అనంతరం తహసిల్దార్ ఏ సాయి కామేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు పి రాజశేఖర్ గిరిజన సంఘ నాయకులు వెంకటేశు చెంబరు నాయక్ లక్ష్మణరావు పకీరు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రెడ్డి శివన్నాయుడు రైతు సంఘం నాయకులు సుబ్బారావు నాగవల్లి ఆవల ఉన్న గ్రామస్తులు గిరిజనులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి : సిటూ

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకి అత్యంత ముఖ్యమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు అప్పగించి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ద్రోహం చేసేందుకు కేంద్రంలోనీ ఎన్డీఏ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించకుండా స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లోకి వెళ్లేలా చేశారన్నారు. ప్రైవేటీకరణ చేసేందుకు ముందుగా విశాఖ స్టీల్ ప్లాంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సుమా 2వేల మందిని తొలగించారని, మిగిలిన వారిని తొలగించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తుందని విమర్శించారు, ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని, తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ నాయకులు బొత్స మోహనరావు, తోట జీవన్, వై మన్మధరావు, వంగల దాలినాయుడు, బి వి రమణ, గొర్లి వెంకటరమణ, ఎం వెంకటరమణ, సంచాన ఉమామహేశ్వరరావు, రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ, సాయి శ్రీనివాస్ టి.గౌరీ శంకర్ పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం ల వద్ద నిరసనలు

విశాలాంధ్ర-చింతూరు : సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 3 సచివాలయం ల వద్ద ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్. పోడియం లక్ష్మణ్. మల్లం సుబ్బమ్మ. మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏజెన్సీ నిరుద్యోగులకు ఆదివాసులకు 2020లో రద్దయిన జీవో నెంబర్ 3 స్థానంలో మేము అధికారం కు వస్తే ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధి రిజర్వేషన్ కల్పించే విధంగా మా ప్రభుత్వం ద్వారా ఆదివాసులకు న్యాయం చేస్తామని ఆరోజు ఎన్నికల హామీ ఇచ్చి ఉన్నారన్నారు. కానీ మెగా డీఎస్సీ ప్రకటనలో ఏజెన్సీ ఉపాధ్యాయ నియామకల్లో ఎస్టీ జనరల్ రిజర్వేషన్ 06 శాతం మాత్రమే అమలు చేయడం. అల్లూరి సీతా రామ రాజు జిల్లా వ్యాప్తంగా 30 ఉపాధ్యాయులు రిజర్వ్ చేయ బడినవి. ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు ఇచ్చిన 100% ఉద్యోగ రిజర్వేషన్ అమలుపై ఎలాంటి నిర్ణయం చేయకపోవడం ఆదివాసులు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. కావున ఐదవ షెడ్యూల్ ఏరియా 1/70 చట్టం అమలు ఏజెన్సీ ఆదివాసులకి నిరుద్యోగులకు ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా 100% ఉద్యోగ అవకాశాలు ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయింపు ఇవ్వాలి. స్థానిక ఆదివాసులకు 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ పునరుద్ధరణ చెయ్యాలి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేయాలని అన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రం నీ సచివాలయ ఇన్చార్జిల్ కి ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడు ఈ సమస్యలన్నీ కూడా మా పై స్థాయి అధికారులకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం కన్నయ్య. నాయకులు పాండు సుబ్బారావు. పాండు నాగార్జున్. కూర భీమయ్య. కనితి సమ్మయ్య. శ్యామల తమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడే నైతిక విలువ లేదు!

మాజీ ఎమ్మెల్యే పై గ్రామస్తుల మండిపాటు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: నియోజకవర్గ పరిధిలో గల సమస్యలపై గాని, ప్రజల కోసం గానీ మాట్లాడే నైతిక విలువ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి లేదని, వైసిపి హయాంలో జోగారావు నియోజకవర్గ స్థాయిలో చేసిన భూ కుంభకోణాలు, అక్రమాలు, గ్రూపు రాజకీయాలు మూలంగానే నేడు వైసీపీ పార్టీ కి ఈ దుర్గతి పట్టిందని అది తెలుసుకోకుండా దెయ్యాలు వేదం వల్లించినట్లు జోగారావు కల్లబొల్లి కబుర్లు చెబుతూ నియోజకవర్గ ప్రజల్ని మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులను, కార్యకర్తలను మోసం చేయడం జోగారాకు వెన్నతో పెట్టిన విద్యని ఆరోపించారు. దాచుకోవడం... దోచుకోవడం కేవలం జోగారావుకి చెల్లుతుందని, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం శ్రమించాలి తప్ప కుట్రలు కుతంత్రాలు చేసి గ్రూపు రాజకీయాలు నడపడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ ఎమ్మెల్యే విజయ్ చంద్ర పై అసత్య ప్రచారాలు చేసి బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమస్య తన దృష్టికి వచ్చిన దాన్ని పరిష్కరించేందుకు బాధితుడు ఎదుటే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదర్శ నాయకుడని కొనియాడారు. మండలంలోని అడ్డ శీల పంచాయతీకి చెందిన ప్రజలు, మాజీ ఎమ్మెల్యే జోగారావు తీరును సోమవారం బహిర్గతం చేశారు. అడ్డాపుశీల గ్రామానికి చెందిన మర్రపు పోలినాయుడు మాట్లాడు తూ ఈ నెల 19న మాజీ ఎమ్మెల్యే జోగారావు ప్రస్తుత ఎమ్మెల్యే బోనెల విజయచంద్రపై తప్పుడు ఆరోపణలు చేశారని, ఆయన చేసిన ఆరోపణలలో ఏ ఒక్కటి నిజం కాదని స్పష్టం చేశారు. తమ గ్రామంలో ఓ పార్టీకి చెందిన వ్యక్తి పదకొండు సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోగా దానిపై జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ కు తాము ఫిర్యాదు చేశామని వెల్లడించారు. కొందరు వ్యక్తులతో తప్పుడు సంతకాలు చేయించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తిని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెనకేసుకొచ్చారని విమర్శించారు. గ్రామ గ్రామాన పార్టీలో గ్రూపులు సృష్టించి ప్రజల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. జోగారావు సాగించిన అక్రమాలకు సంబంధించి అనేక ఆధారాలు తన వద్ద ఉన్నాయని పోలి నాయుడు వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎమ్మెల్యే విజయ చంద్ర బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతుంటే ఓర్వలేక తప్పుడు విమర్శలు చేస్తున్నారని గ్రామస్తులు ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే జోగారావు చేసిన అవినీతి,అక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

జివో 3వ స్థానంలో నూతన చట్టం అమలు చెయ్యాలి

జేఏసీ శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో సోమవారం ఆదివాసి జేఏసీ నాయకులు, గిరిజన ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ యువకులు, వివిధ పార్టీల నాయకులు జివో నెంబర్ 3 స్థానంలో నూతన చట్టం తీసుకురావాలని, మెగా డీఎస్సీలో ఏజెన్సీ గిరిజన ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రత్యేక ప్రకటన ద్వారా భర్తీ చేయాలని కోరుతూ సీతంపేట సంత మార్కెట్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు శాంతి యుత ర్యాలీ జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ గ్రీవెన్స్ లో పాల్గున్న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఏ పిఓ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి కి జేఏసీ నాయకులు తమ సమస్యలను తెలుపుతూ వినతిపత్రం అందించారు. ఏజెన్సీలో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, త్రాగునీరు సమస్య పరిష్కరించాలని, ఎత్తైన గిరిజన ప్రాంతాలకు రహదారులు నిర్మించాలని, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని , ఐటీడీఏలో అన్ని శాఖల్లో ఖాళీగ ఉన్న ఉద్యోగాలను గుర్తించి గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలని, జేఏసీ నాయకులు బిడ్డిక. శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ దృష్టికి ఏజెన్సీ సమస్యలను తీసుకువెళ్లారు. ఈ సమస్యలపై దృష్టి సారిస్తామని కలెక్టర్, పిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బిడ్డక. ఉమామహేశ్వరరావు, రామ్మోహన్, బిడ్డక. అప్పారావు, ఎమ్. తిరుపతిరావు, మూటక. రవి, పురుషోత్తం, సూరిబాబు, అరిక.భాస్కర్ రావు, కె కృష్ణారావు, పాల్గొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనారావు, తమ పోలీసు బృందంతో, బందోబస్తు నిర్వహించారు.

వలస ఆదివాసీ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-చింతూరు: వలస ఆదివాసీ ప్రాంతాల్లో బాలల ప్రాథమిక సంరక్షణ, అభివృద్ధిని బలోపేతం చేయడంలో ముందడుగు వేస్తూ, సమారిటన్స్ ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో పుంగుట్ట, పాత వినాయకపురం, ఆముదలపేట గ్రామాల్లో మూడు నూతన అంగన్వాడీ కేంద్రాలు విజయవంతంగా ప్రారంభించారు. వీటి నిర్మాణం కోసం రూ. 2.2 లక్షలు వెచ్చించారు. ఈ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, తల్లులకు ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య వంటి సేవలను మరింత సురక్షితమైన, సరైన వాతావరణంలో అందించేందుకు ఉపయోగపడతాయని సర్పంచ్ పాయం చంద్రయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రామ్ కుమార్ బృందం, స్థానిక సర్పంచ్ పాయం చంద్రయ్య , ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహానాడు విజయవంతం చేయండి

మండల అధ్యక్షులు ఆనందరావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల నెరవేరితే లక్ష్యంగా చేపడుతున్న మహానాడులో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భాగస్వాములు కావాలన్నారు. మహానాడుకు బయలుదేరే నాయకులు, కార్యకర్తలకు బస్సులు కేటాయించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ ధన్నేరావు, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు సింహాద్రి పాల్గొన్నారు.

క్రీడలతో శరీరం దృఢత్వం : సర్పంచ్ కొమ్ములు

విశాలాంధ్ర -దుంబ్రిగుడ: క్రీడలతోనే శరీరం దృఢత్వంగా ఉం టుందని సర్పంచ్ కొమ్ములు అన్నారు. మండలం లోని కొర్రాయి పంచాయతీ బొందు గూడ గ్రామంలో యూత్ సమ్మర్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గాలకు నడవకుండా సన్మార్గంలో నడవాలని చెప్పారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కొమ్ములు నాయుడు, గిరిజన యువత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి రేషన్ అందించే ఎండియు వాహనాల రద్దును ప్రభుత్వం పునరాలోచించాలి

చౌడుపల్లి సర్పంచ్ లలిత, వైకాపా నాయకుడు సింహాచలం.

విశాలాంధ్ర-చింతపల్లి : ఇంటింటికి రేషన్ అందించే ఎండియు వాహనాల రద్దును ప్రభుత్వం మరో మారు పునరాలోచించాలని చౌడుపల్లి సర్పంచ్ గేమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం దంపతులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ అందించాలనే లక్ష్యంతో ఎం డి యు వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చి ఇంటింటికి రేషన్ అందించడం జరిగిందన్నారు. అటువంటి ప్రజోపయోగకరమైన పథకాలను తొలగించడంపై ప్రస్తుత ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పరిపాలన అనే లక్ష్యంతో పథకాలను రూపొందిస్తే, కూటమి ప్రభుత్వంలో వాటిని నిర్వీర్యం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎం డి యు వాహనాల ద్వారా కాకుండా డి ఆర్ డిపోలు ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడం వలన రేషన్ లబ్ధిదారులు డి ఆర్ డిపోల వద్ద క్యూ కట్టవలసిన పరిస్థితులు రానున్నాయని దీనివలన రేషన్ లబ్ధిదారులు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి దుందుడుకు నిర్ణయాలు చేయకుండా కూటమి ప్రభుత్వం ఎండియు వాహనాల రద్దు విషయాన్ని మరో మారు పునరాలోచన చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

పాలకొండ ప్రాంత రైతాంగం మోసపోకండి...

- నిజమైన ఉద్యమానికి తోడుగా ఉండండి....
- తోటపల్లి నిర్వాసితుల నాయకుడు మర్రపు పోలినాయుడు

విశాలాంధ్ర -పాలకొండ/వీరఘట్టం: పాలకొండ ప్రాంత యావత్ రైతాంగం మోసపోవద్దని నిజమైన ఉద్యమానికి అండదండలుగా ఉండాలని తోటపల్లి నిర్వాసితుల నాయకుడు మర్రపు పోలినాయుడు (బంటువాని వలస)తదితరులు పేర్కొన్నారు సోమవారం పాలకొండలో స్థానిక ఎలైట్ కాలేజీ ఆవరణలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల తోటపల్లి ఎడమ కాలువ అధీనీకరణ కోసం ఉద్యమం చేపడతానని అందరూ సహకరించాలని బంటు దాసు అనే వ్యక్తి ఎక్స్ సర్పంచ్ తిరుగుతూ ఉన్నాడని ఇతని మోసపూరితమైన మాటలు రైతులు,నాయకులు,ప్రజలు,నమ్మవద్దని హెచ్చరించారు ఈ దాసు అనే వ్యక్తి అడ్డాపు జిల్లా తదితర ప్రాంతాల్లో అనేకమైన భూకబ్జాలు భూ ఆక్రమణలు దందాలకు పాల్పడి కోట్లాది రూపాయలు ధనార్జన చేసనుకున్నాడే తప్ప నిజమైన ఉద్యమకారుడు కాదని నేటికి కూడా తోటపల్లి నిర్వాసితుల గ్రామాలైన పిన్నింటిరాయుడి వలస బంటువాని వలస బాసంగి గీజభ సుంకి అనేక గ్రామాలలో నిర్వాసితులకు పరిహారం అందలేదని ఉట్టికేగనమ్మ స్వర్గానికేగినట్లు చెప్పుకొని తిరుగుతూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వ్యక్తి దాసు అని దుయ్యబట్టారు సొంత ఇంటి కోసం 11 సెంట్లు భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టాడని గ్రామస్తులందరము పోరాటం చేసి లోకయుక్తలో కేసు వేయడంతో ఇంటి నిర్మాణాలు కూల్చివేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పార్వతీపురం మన్యం జిల్లాలో అనేకమైన ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని వాటి గురించి కనీసం పట్టించుకోకుండా తోటపల్లి ఎడమ కాలువపై అర్ధాంతరంగా ఎందుకు ఇంత ప్రేమ వచ్చిందో అర్థం చేసుకోవాలని రైతులను ఈ సందర్భంగా కోరారు ఈయన అక్రమాలపై ప్రతిదీ సాక్షాదారాలతో ఉన్నాయని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలకు రైతులకు మోసం చేయడం తప్ప చేసేది ఏమీ లేదని వెల్లడించారు దీనికోసం గరుగుబిల్లి మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన ఈయన చేసిన మోసపూరిత ఘనకార్యాలు తేటతెల్లమవుతాయని తెలిపారు వామపక్ష భావాలు ఉన్నాయని చెప్పుకొని తిరుగుతూ వామపక్ష భావాలు గల వ్యక్తులకు చెడ్డ పేరు తెస్తూ తిరగడమే ఇతని ఉద్యమమని ఆవేదనతో తెలిపారు దీంతోపాటు బంటువాని వలస గ్రామస్తులు ఆకెన శివకుమార్ చందనపల్లి రాజేషు ఓలేటి సురేషు ఆకైనా భాస్కరరావు తో పాటు పాలకొండ ప్రాంత రైతు సంఘం నాయకులు బుడితి అప్పలనాయుడు చేబోతుల లక్ష్మీనారాయణ కనపాక చౌదరి నాయుడు గురుబిల్లి అప్పలనాయుడు పామోటి వైకుంఠ రావు వెంకటరమణ అనేకమంది అడ్డాపుజిల్లా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు

విశాలాంధ్ర-వై.రామవరం: మండలంలో పలు సచివాలయాల్లో సోమవారం యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో డిఆర్‌డిఏ నిర్వహించిన ఈ యోగా కార్యక్రమాల్లో పలువురు మహిళలు,ఉద్యోగులు పాల్గొన్నారు.వచ్చే నెల 9వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.

బీజేపీ నాయకులు ఆధ్వర్యం లో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-వై.రామవరం: మండలంలో చవిటి దిబ్బలు గ్రామం లో సోమవారం మండల బీజేపీ అధ్యక్షులు కడబాల ఆదివిష్ణు ఆధ్వర్యం లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పహల్గాం ఉగ్ర వాదులను మట్టు బెట్టేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయానికి మద్దతుగా ర్యాలీ జరిపారు.దేశం పై దాడి చేస్తే ఎలాంటి పర్యవసానం జరుగుతుందో భారత సైనిక శక్తి ద్వారా మోదీ ప్రభుత్వం నిరూపించిందని ఆదివిష్ణు అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారామన్నదొర, స్వప్నకుమారి, కె. కృష్ణారెడ్డి, కుంజం రామారావు, పల్లాల స్వామిరెడ్డి, ఉపాధ్యక్షులు వెదుళ్ళ సత్యవతి, పల్లాల పండురెడ్డి,బచ్చల సుబ్బారెడ్డి,బలిరెడ్డి సూర్యం తదితరులు పాల్గొన్నారు.అనంతరం పార్టీలోని కి పలువురు చేరారు.

30న తోటపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యోగాంధ్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30వ తేదీన తోటపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులతో యోగ కార్యక్రమం నిర్వహించే ప్రదేశాన్ని సందర్శించారు. యోగాంధ్ర కార్యక్రమంను జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఆయన చెప్పారు. పర్యాటక ప్రాంతాలలో నిర్వహణలో భాగంగా ఈ నెల 30వ తేదీన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద యోగ కార్యక్రమం జరుగుతుందన్నారు. జూన్ 5వ తేదీన సీతంపేట ఎన్.టి.ఆర్ అడ్వెంచర్ పార్క్ లోనూ, 12వ తేదీన మక్కువ మండలం వెంగళరాయ సాగర్ వద్ద గల ఏనుగు కొండ దగ్గర యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం సీతంపేట, పార్వతీపురం, పాలకొండ, సాలూరు పురపాలక సంఘాల పరిధిలో పెద్ద ఎత్తున అవగాహనకు యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. మాస్టర్ ట్రైనర్ ల శిక్షణ పూర్తి చేశామని, గ్రామ , మండల స్థాయిలో యోగా శిక్షకుల నమోదు చేయడం జరుగుతోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములై జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి యోగ పోటీలు ప్రారంభం అయ్యాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఐటిడిఎ వినతులు సకాలంలో పరిస్కారం చెయ్యాలి : కలెక్టర్

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించుకున్నారు. పెద్దూరు గ్రామానికి చెందిన హిమరక రవిబాబు గ్రామానికి మంచినీటి వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గడిగుడ్డి గ్రామానికి చెందిన సవర లక్కాయి ఆయిల్ ఇంజన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బంబడుగూడ గ్రామానికి చెందిన సవర బాలరాజు 1బి అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు, దిబ్బగూడ గ్రామానికి చెందిన ఎజ్జు సన్యాసి ఉపాధి హామీ పథకం ద్వారా భూమి అభివృద్ధి చేయాలని వినతిపత్రం సమర్పించారు.గాటి గుమ్మడ గ్రామానికి చెందిన రమేష్ సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఉపాధి హామీ పీడీ రామచంద్రరావు, ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ కుమార్, వెలుగు ఏపీడి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో భారీ వర్షానికి సేదతీరిన ప్రజానీకం

విశాలాంధ్ర-అడ్డతీగల: అడ్డతీగల మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది మధ్యాహ్నం నుండి కురిసిన భారీ వర్షానికి ప్రజలు సేదతీరారు మధ్యాహ్నం వరకు సూర్యుని ప్రతాపంతో ఉక్కిరి బిక్కిరైనా మండల ప్రజలు ఒక్కసారిగా మధ్యాహ్నం నుండి కురిసిన భారీ వర్షానికి సేద తీరారు. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో సుమారు గంటసేపు జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించింది. మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు మొత్తం రోడ్లపైనే పరుగులు తీసింది.

సత్వర పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : పిజీఆర్ఎస్ విభాగానికి ప్రజల నుంచి వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజి ఆర్ఎస్ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, కె.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రహదారి సౌకర్యం లేనందున అత్యవసర సమయాల్లో వైద్య సేవలకు డోలీపై తీసుకువెళ్లవలసి వస్తున్నందున రహదారి సౌకర్యం కల్పించాలని గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి గ్రామానికి చెందిన కె. చిట్టిబాబు అర్జీ సమర్పించారు. తమ ఇల్లు తోటపల్లి రిజర్వాయర్ ముంపునకు గురైనందున ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ గాని, ఎటువంటి నష్ట పరిహారం అందలేదని విచారణ జరిపి న్యాయం చేయాలని జియ్యమ్మవలస మండలం బాసంగి గ్రామానికి చెందిన ఎన్. అత్యుతరావు దరఖాస్తు అందజేశారు. ఐటిడిఎ ద్వారా ఋణాన్ని మంజూరు చేస్తే బోలోరో లగేజి వాహనాన్ని కొనుగోలు చేసి జీవన ఉపాధి పొందుతానని, రుణం మంజూరు చేయాలని సాలూరు మండలం వర్లవలస గ్రామానికి చెందిన ఎస్. శ్రీను కోరారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని పాచిపెంట మండలం పెద చీపురు వలస గ్రామానికి చెందిన చెల్లూరి సన్యాసిరావు కోరారు.

వాహనాలు ద్వారానే రేషన్ బియ్యం పంపిణి చేయాలి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: గతంలో మాదిరిగానే ఇంటింటికి వాహనాల ద్వారానే రేషన్ బియ్యం పంపిణి చేయాలని సిపిఎమ్ పార్టీ మండల కన్వీనర్ కూరంగి సీతారాం డిమాండ్ చేశారు. సోమవారం అయన ఇదే విషయం పై మండల తహసీల్దార్ నుడుపూరు చిన్నారావుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న రేషన్ పంపిణీ చేసే వాహనాల రద్దు నిర్ణయం వలన గిరిశిఖర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని కిలో మీటర్ల మేర నడుచుకుంటూ వచ్చి గంటల తరబడి రేషన్ డిపోల వద్ద నీరీక్షించి వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని అంతే కాకుండా దీనిపై అదార పడి జీవిస్తున్న వాహన యజమానులు బ్రతిని కోల్పోయి రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం దీనిపై పునః సమీక్ష జరపి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు.

బచ్చులూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన డొంకరాయి ఎస్సై శివకుమార్

విశాలాంధ్ర- మోతుగూడెం: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ ఐపీఎస్, చింతూరు అడిషనల్ ఎస్పీ శ్రీ పంకజ్ కుమార్ మీనా ఐపిఎస్, రంపచోడవరం ఓ ఎస్ డి శ్రీ జగదీష్ ఆడహల్లి ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్సై శివకుమార్ వారి సిబ్బందితో, సిఆర్పిఎఫ్ పోలీసులు, యాంటీ నక్సల్ స్క్వాడ్ పోలీసుల తో బచ్చులూరు గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికై ముందస్తు చర్యలలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా గ్రామంలో ఉన్న ఇళ్లు మొత్తం క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామంలో నివసిస్తున్న వారి వివరాలు, గంజాయి కేసులో అరెస్ట్ కాబడిన వారి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరూ కూడా గంజాయి జోలికి పోకూడదని, గంజాయి వల్ల చాలా కుటుంబాలు నాశనం అవుతున్నాయని, గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో వారికే అర్థం కాక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతున్నారని అన్నారు. గంజాయి కేసులో ఇరుక్కుంటే కుటుంబం అస్తవ్యస్తంగా తయారవుతుందని, కుటుంబానికి సమాజంలో గౌరవం దక్కదని అన్నారు. ఒకసారి గంజాయి కేసులో ఇరుక్కుంటే రౌడీషీట్ కూడా ఓపెన్ చేసే అవకాశం ఉందని, తెలిపారు. గంజాయి ద్వారా సంపాదించిందంతా ప్రభుత్వం సీజ్ చేస్తుందని, అదేవిధంగా వారి కుటుంబాలకు కూడా సంక్షేమ పథకాలు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. మావోయిస్టులకు ఎటువంటి సహకారం అందించకూడదని వారికి సహాయ సహకారాలు అందిస్తే ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ను నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అంతా కృషిచేయాలి

ఆసరాడ గ్రామస్తులకు జీకే వీధి తహసిల్దార్ రామకృష్ణ

విశాలాంధ్ర-చింతపల్లి/ జీకే వీధి : ఆంధ్రప్రదేశ్ ను నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీకే వీధి తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. నవోదయం - 2.0 కార్యక్ర మంలో భాగంగా చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె కూర్మారావు ఆధ్వర్యంలో జీకే వీధి మండలంలోని ఆసరాడలో నాటుసారాకు వ్యతిరేకంగా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసీల్దార్ మాట్లాడుతూ నాటు సారా తయారు, క్రయ విక్రయాల వలన ఎన్నో కుటుంబాలు ఛిద్రమయ్యాయన్నారు నాటు సారా సేవించడం వలన ఎంతోమంది తక్కువ వయసులోనే మరణిస్తున్నారని, కుటుంబ యజమానుల మరణాల వలన ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అటువంటి పరిస్థితులను అధిగమించేందుకు నాటుసారా నియంత్రణ ఒక్కటే మార్గం అన్నారు. అనంతరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కూర్మారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, నాటు సారా తయారు చేసినా, క్రయవిక్రయాలకు పాల్పడినా ఆంధ్రప్రదేశ్ ప్రోహిబిషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటుసారా సంబందిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా రహితంగా తయారు చేసేందుకు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. క్రైమ్ ప్రోన్ గ్రామమైన ఆసరాడ గ్రామంలో సభ్యులు అందరూ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప తహసిల్దార్ సత్యనారాయణ, ఎస్సై అప్పలనూరి, వీఆర్వో ఎస్ కృష్ణారావు, మహిళా సంరక్షణ అధికారిని శాంతి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్సై రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ఈసీలు నాయుడు, శివ, రవితేజ, చంద్రరావులు గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు, యువతి, యువకులు, గ్రామస్తుల చేత నాటు సారా రహిత రాష్ట్ర నిర్మాణంగా డిక్లేర్ చేసి నవోదయం 2.0 లో భాగంగా ధ్రువీకరించి రాతపూర్వకంగా తీర్మానం చేసి ఎక్సైజ్ సీఐ కూర్మారావుకు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, సీఐ కూర్మారావుతో కలిసి మొక్కలు పంపిణీ చేశారు.

నేటి నుండి గ్రామ స్థాయిలో యోగాంధ్ర పోటీలు

విశాలాంధ్ర-పార్వతీపురం : యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యోగ పోటీలు ఉంటాయని, ఇందులో విజేతలను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి, 20 నుండి 35 మధ్య వయస్సు గల వారికి, 35 సంవత్సరాలు పైబడిన వారికి మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. వివిధ యోగ ఆసనాల పోటీలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ మేరకు యోగా చేయవచ్చని పిలుపునిచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి పోటీలను సమన్వయం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో పెద్ద ఎత్తున యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. రోజు వారిగా వివిధ ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ ఇందులో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ జరిగే కార్యక్రమాలను సంబంధించిన పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు.

యోగా శిక్షకులను నమోదు చేయాలి

గ్రామ, మండల స్థాయిలో యోగా శిక్షకులను నమోదు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. శిక్షకుల వివరాలు సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. యోగాంధ్రను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయుటకు ప్రజల భాగస్వామ్యం ఉండాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర వెబ్ సైట్ ద్వారా పెద్ద ఎత్తున నమోదు కావాలని పిలుపునిచ్చారు. యోగ అద్భుతమైన కార్యక్రమమని, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడమే కాకుండా ఆరోగ్య సంరక్షణకు నాంది కాగలదని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఇతర జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.